


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 05-11-2022 | సంపుటి : 04 | సంచిక : 67 | పేజీలు : 4 | వెల : రూ 3-00


# తూర్పుగోదావరికి సీఎం జగన్..



అమరావతి: ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలో బయో ఇథనాల్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి అనేక సంస్థలు ముందుకొస్తున్నాయి. ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి వద్ద సుమారు రూ.270 కోట్లతో అస్సాగో ఇండస్ట్రీస్ ఏర్పాటుచేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు.రాజమహేంద్రవరానికి సమీపంలోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లో 20 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ యూనిట్ ద్వారా రోజుకు 200 కిలోలీటర్ల బయో ఇథనాల్ ఉత్పత్తి అవుతుంది. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 100 మందికి, పరోక్షంగా 400 మందికి ఉపాధి లభించనుంది. ముడిచమురు దిగుమతుల బిల్లును తగ్గించుకోవడంతోపాటు హరిత ఇంధన వినియోగం పెంచడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న లక్ష్యంగా 2025-26 నాటికి ప్రతి లీటరు పెట్రోల్‌లో 20 శాతం బయో ఇథనాల్ మిశ్రమం కలపడాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ప్రస్తుతం లీటరు పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం సగటున 8.41 శాతంగా ఉంది. కోటిలీటర్ల ఇథనాల్‌ను వినియోగించడం ద్వారా 20 వేల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతున్నట్లు అనేక పరిశీలనల్లో వెల్లడైంది. ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించడంతో అనేక సంస్థలు ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి.భూ కేటాయింపుల దగ్గర నుంచి అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ చూపిందని, ఈ పెట్టుబడుల ద్వారా హరిత పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశీష్ గుర్నానీ తెలిపారు. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ యూనిట్ ద్వారా 500 మందికి ఉపాధి లభించడమే కాకుండా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రైతులకు అదనపు ప్రయోజనం లభిస్తుందని చెప్పారు. పాడైపోయిన ఆహారధాన్యాలు, నూకలు, వ్యవసాయ ఉత్పత్తుల అవశేషాలు వినియోగించి ఇథనాల్‌ను తయారు చేయడం ద్వారా రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు.

**పర్యటన షెడ్యూల్ ఇదే..**

**రాజమహేంద్రవరం వద్ద అస్సాగో బయో ఇథనాల్ ప్లాంట్**

**రూ.270 కోట్లతో రోజుకు 200 కేఎల్‌పీడీ సామర్థ్యంతో ఏర్పాటు**

**20 ఎకరాల్లో ఏర్పాటవుతున్న ఈ యూనిట్ ద్వారా 500 మందికి ఉపాధి**

**నేడు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన**

**2024 నాటికి ఉత్పత్తి ప్రారంభించే విధంగా కంపెనీ ప్రణాళిక**

**బియ్యం నూకలు, చెరుకు, వేరుశనగ, జొన్నల నుంచి ఇథనాల్ ఉత్పత్తి**

**కోటిలీటర్ల ఇథనాల్ వినియోగంతో తగ్గనున్న 20 వేల టన్నుల కర్బన ఉద్గారాలు**

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డిలో అస్సాగో ఇండస్ట్రీస్ ఏర్పాటుచేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరతారు. 10.30 గంటలకు గుమ్మళ్ళదొడ్డి చేరుకుంటారు. 10.45 గంటల నుంచి 11.40 గంటల వరకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తిరుగుప్రయాణం అవుతారు.రాష్ట్రంలో బయో ఇథనాల్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి అనేక కంపెనీలు ముందుకొస్తున్నాయి.అస్సాగోతో పాటు క్రిభ్‌కో, ఇండియన్ ఆ యిల్ కార్పొరేషన్, ఎకో స్టీల్, సెంటిని, డాల్వకో ట్, ఈఐడీ ప్యారీ వంటి సంస్థలు కలిపి సుమారు రూ.2,017 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి.

# తమిళనాడులో కుండపోత వర్షాలు..

**మరో రెండు రోజులు స్కూళ్లు, కాలేజీలకు సెలవు**



చెన్నై: తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పుదుచ్చేరి రాష్ట్రం అంతటా, తమిళనాడులో రాజధాని చెన్నైతోపాటు దాని పరిసరాల్లో 22 జిల్లాల్లో వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. దాంతో రెండు రాష్ట్రాల్లో శుక్ర, శనివారాల్లో కూడా కాలేజీలు, స్కూళ్లకు సెలవు ప్రకటించారు. తమిళనాడులో వచ్చే ఆదివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు చెన్నై సహా 22 జిల్లాలను అప్రమత్తం చేసింది. చెంగల్‌పేట్, శోలింగనల్లూర్, కేలంబాక్కమ్ నగరాల్లో 4 సెంటీమీటర్ల చొప్పున, అన్నా యూనివర్సిటీ, తంబారమ్ నగరాల్లో 3 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదు కాగా.. మామల్లపురంలో అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది.కాగా, ఇవాళ నీలగిరి, కోయంబత్తూర్, తిరుప్పూర్, దిండిగుల్, థేని జిల్లాలతోపాటు, రాజధాని చెన్నైలోని తొండియార్‌పేట్, వేలచేరి, వండల్లూర్, వలజాబాద్, నెమిలి, అరక్కోనమ్ ఏరియాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది.

# 'పవన్ కల్యాణ్ మీద రెక్కీ చేసింది చంద్రబాబు మనుషులే'



తాడేపల్లి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ మీద రెక్కీ చేయించింది చంద్రబాబు మనుషులేనని రెడ్డి, కమ్మ, కాపు కార్పోరేషన్ల చైర్మన్లు స్పష్టం చేశారు.పవన్ కల్యాణ్‌పై వైఎస్సార్‌సీపీ రెక్కీ నిర్వహించిందంటూ వచ్చిన వార్తలను రెడ్డి, కమ్మ, కాపు కార్పోరేషన్ల చైర్మన్లు ఖండించారు. ' పవన్‌పై రెక్కీ చేసింది చంద్రబాబు మనుషులే. సోషల్ మీడియాలో మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. వంగవీటి రంగా హత్య? వెనుక ఎవరున్నారో ప్రజలు ఆలోచించాలి. కోనసీమ, తిరుపతి ఘటనల వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు. అల్లర్ల వెనుక పవన్ కల్యాణ్ మనుషులే ఉన్నారు' అని రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు.'రాష్ట్రంలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. విజయ్, ఆదిత్య చౌదరి, సాయికృష్ణ చౌదరి రెక్కీ నిర్వహించారు. రెక్కీ నిర్వహించిన వారు చంద్రబాబుతో ఫొటోలు దిగారు. కులాల కుంపట్లతో పవన్‌ను చంద్రబాబు బలి పశువును చేస్తున్నారు' అని కమ్మ కార్పోరేషన్ ఛైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ తెలిపారు.'పవన్ సభకు జనసమీకరణం చేసింది టీడీపీ కాదా?, కుట్ర పూరిత రాజకీయాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రెడ్డి, కాపుల మధ్య గొడవలు పెట్టి చంద్రబాబు లబ్ధి పొందాలని చూస్తున్నారు. జనం అన్నీ గమనిస్తూనే ఉన్నారు. చీఫ్ ట్రిక్స్ చేస్తే జనం పట్టించుకోరు. సీఎం జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచిస్తామే తప్ప కుట్రల గురించి కాదు. కాపు సామాజికవర్గం మీద కుట్ర జరుగుతుంది' ' అని కాపు కార్పోరేషన్ చైర్మన్ అడపా శేషు పేర్కొన్నారు.

# రాజధానిపై దాఖలైన పిటిషన్లు పరిశీలించకుండా విచారణ చేపట్టలేం: సుప్రీంకోర్టు



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. బెంచ్ కార్యకలాపాలు ముగియనుండడంతో పిటిషన్లపై విచారణ చేపట్టే విషయాన్ని రైతుల తరఫు న్యాయవాదులు ప్రత్యేకంగా ప్రస్తావించారు.అయితే ఈ పిటిషన్లను పరిశీలించకుండా, కేసు వివరాలు తెలుసుకోకుండా విచారణ చేపట్టలేమని జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ హృషికేష్‌రాయ్‌ల ధర్మాసనం పేర్కొంది. తమ వద్దకు వచ్చిన పిటిషన్లను పరిశీలించిన తర్వాతే వాదనలు వింటామని, అప్పటివరకు వేచి ఉండాలని ధర్మాసనం సూచించింది.అయితే ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని.. వాయిదా వేయకుండా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది కోరారు. ఈ కేసులో ఉన్న అత్యవసరం ఏమిటో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును అమలు చేయడం లేదని.. ప్రభుత్వంపై ఉల్లంఘన పిటిషన్ దాఖలు చేశారని న్యాయస్థానానికి వివరించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర హైకోర్టు మార్చిలో తీర్పు ఇస్తే సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని రైతుల తరఫు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. తమకు కొంత సమయం ఇస్తే పిటిషన్లపై అధ్యయనం చేసి తదుపరి విచారణ చేపడతామని జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ హృషికేష్‌రాయ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నెల 7వ తేదీకి విచారణ వాయిదా వేస్తామని తెలిపింది.తమకు వారం రోజుల సమయం ఇవ్వాలని రైతుల తరఫు సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్ ధర్మాసనాన్ని కోరారు. వారం రోజులు సమయం ఇస్తే.. కేసుకు సంబంధించి పూర్తి వివరాలతో కోర్టు సౌకర్యార్థం ఒక అఫిడవిట్‌ను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నారీమన్ పేర్కొన్నారు. అంత సమయం కాకుండా 7వ తేదీనే విచారణకు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం కేసు విచారణను ఈనెల 14వ తేదీకి వాయిదా వేసింది.

# మైనారిటీలకు మొండి చెయ్యి చూపించిన ప్రభుత్వం

**చంద్రబాబు నాయుడు**





మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముస్లిం మైనారిటీ సెల్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తరువాత పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు మొదలైంది. మైనారిటీ సమావేశం ద్వారా ఇది స్పష్టంగా కనిపిస్తుంది. జగన్ ఎన్నికల తరువాత జైలుకు వెళ్లడం ఖాయం. ఆ పార్టీ బంగాళాఖాతంలో కలవడం ఖాయం. మత సామరస్యం కాపాడిన పార్టీ తెలుగు దేశం పార్టీ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీలకు ఒక్క పని చేశారా? దేశంలో మొదటి సారి మైనారిటీలకు కార్పొరేషన్ పెట్టింది టిడిపి. ఉర్దూను రెండో అధికారిక భాష చేసింది టిడిపి. దీనిపై జగన్ కు, వైసిపి నేతలకు డౌట్ ఉంటే గూగుల్ ను అడిగితే చెపుతుందని అన్నారు.హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటీ పెట్టించిన ఘనత తెలుగు దేశం పార్టీది. హజ్ హౌస్ కట్టి, హైదరాబాద్ నుంచి నేరుగా ఫ్లైట్స్ పెట్టిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం. అసెంబ్లీ ఎదురుగానే నాడు హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టాం. మైనారిటీలపై టిడిపికి ఎప్పుడూ ప్రత్యేకమైన ప్రేమ ఉంది. రాష్ట్ర విభజన తరువాత కర్నూలులో మళ్లీ ఉర్దూ యూనివర్సిటీ పెట్టాం. విజయవాడలో, కడపలో హజ్ హౌస్ లు కట్టాం. ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇచ్చాం. దుల్హాన్ పథకం మనమే తెచ్చాం..... ఇప్పుడు ఇస్తున్నాడా ఈ ముఖ్యమంత్రి. దోచుకోవడం...దాచుకోవడం తప్ప ఈ సిఎంకు మరేమీ చెయ్యరు. దుల్హాన్ పథకానికి ఆంక్షలు పెట్టాడు...10తరగతి చదవాలి, కారు ఉండకూడదు, 300 యూనిట్ల కరెంటు వాడకూడదు అని ఆంక్షలు పెట్టారు. పథకం ఇవ్వను అంటున్నాడు. పక్క జిల్లా వారిని పెళ్లి చేసుకున్నా పథకం వర్తించదు అని ఆంక్షలు పెట్టింది ఈ ప్రభుత్వం. నాడు రూ.163 కోట్లతో 32,722 మంది మైనార్టీ వధువులకు దుల్హాన్ సాయం. జగన్ రెడ్డి మైనార్టీ వివాహాలకు రూ.లక్ష ఇస్తానని ఉత్తుత్తి హామీ ఇచ్చాడు. విదేశీ విద్యోన్నతి పథకంలో 527 మైనార్టీ విద్యార్థులను విదేశాలకు పంపామని అన్నారు.ముస్లిం యువతకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మూడు లక్షల రుణం ఇచ్చాం.అందులో లక్ష సబ్సిడీ ఇచ్చి యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఇచ్చామని అన్నారు. ఏటా 10 వేల మంది ముస్లింలు రుణాలు పొంది వ్యాపారాలు పెట్టుకున్నారు. నాడు 316 దర్గాలు, 1,365 మసీదులు, 43 ఖబరస్థాన్లు, 66 ఈద్గాలు, 164 ముస్లిం ప్రార్థనా మందిరాలకు మరమ్మతులు, నిధులు ఖర్చు చేశాం. భారత దేశ చరిత్రలో ముస్లిం పెద్దలకు ఆర్థిక సాయం చేసిన ఏకైక ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం. ఇమామ్ లకు, మౌజన్ లకు అండగా నిలిచిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం. టిడిపి ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాం. ఎవరైనా వక్ఫ్ బోర్డు ఆస్తులు వైపు చూస్తే తాట తీస్తాం అని నాడు హెచ్చరించామని అన్నారు. అయితే ఇప్పుడు వేల కోట్ల వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. మనం ఏమారితే...సొంత ఆస్తులు కూడా ఇలాగే కొట్టేస్తారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ప్రాణాలు తీశారు. రైల్వే ట్రాక్ పై భార్యా బిడ్డలను కట్టేసి కుటుంబం మొత్తం ప్రాణాలు తీసుకుంది. ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు రక్షణ లేదు, ఆస్తులకు రక్షణ లేదు. బలహీన వర్గాల నాయకుడు అయ్యన్నను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. వివేకా హత్య కేసు పరిణామాలను పక్కదారి పట్టించేందుకే అయ్యన్నను అరెస్టు చేశారు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, విదేశీ విద్యాధరణ పథకం, దుల్హాన్ పథకం, మైనార్టీ కార్పొరేషన్ నిధులు రద్దు చేశారు. సాక్షి పత్రికకు ఏడాదికి 500 కోట్లు ఇస్తారు...దుల్హాన్ పథకానికి మాత్రం నిధులు లేవు అంటారు. సాక్షి గుమస్తాలకు ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తారు...ముస్లింలకు మాత్రం సాయం చెయ్యరు. షరీఫ్ మండలి చైర్మన్ గా ఉండి నిజాయితీగా పని చేశారు. ప్రాణం పోయినా తప్పు చెయ్యను అని చెప్పారు. ఎంతో నిజాయితీ పరుడు అయిన షరీఫ్ ను ముస్లింలకే పుట్టావా అని మండలిలో అడుగుతారా ? మాజీ మంత్రి ఫరూక్ కాలిగోటికి సరిపోని వాళ్లు సైతం అయనను విమర్శిస్తున్నారు. ముస్లిం సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరగాలి. ముస్లిం వర్గానికి పెద్దగా ఆస్తులు ఉండవు. కష్టపడి పనిచేసి జీవితాలు సాగిస్తారు. పేదరికంలో ఉండే ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పనిచెయ్యాలని అన్నారు జగన్ ప్రజలకు నొక్కేది ఉత్తుత్తి బటన్....బట్ ఇన్ ద్వారా మద్యం, ఇసుక డబ్బు జగన్ కు చేరుతుంది. మద్యం డబ్బు ఎటుపోతుంది.

# రాత్రివేళల్లోనూ శ్రీశైలం బస్సులు

**కార్తీకమాసం నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక చర్యలు**

హైదరాబాద్: పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ప్రయాణికులకు శుభవార్త తెలిపింది.శ్రీశైలం వెళ్లే భక్తులకు ఈ నెల 20 వరకు రాత్రి వేళల్లో ఎక్కడా ఆగకుండా శ్రీశైలంలో దర్శనం చేసుకునేలా వీలు కల్పించారు. ప్రస్తుతం రాత్రివేళల్లో ఘాట్ రోడ్ల వద్ద బస్సులను నిలిపి తిరిగి ఉదయం వేళల్లో ఫారెస్ట్ అధికారులు బస్సులను అనుమతించేవారు.ఈ నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రిజినల్ రీజియన్ మేనేజర్ ఎ.శ్రీధర్ ఎంజీబీఎస్, జూబ్లీ బస్టాండ్ల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను మున్ననూర్, దోమలపెంట చెక్‌పోస్టుల వద్ద నిలపకుండా రాత్రివేళల్లోనూ ప్రయాణానికి అనుమతించాలని ఫారెస్ట్ అధికారులకు విన్నవించారు. ఇందుకు అంగీకరించిన




తెలంగాణ ఫారెస్ట్ అధికారి రాకేష్ మోహన్ డోపిడియాల్ ఈ నెల 20 వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో బస్సులను అనుమతించిన ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు

# సంపాదకీయం

శనివారం 05-11-2022

## తగ్గిపోతున్న ఇంజనీరింగ్ ప్రమాణాలు

కాలంతోపాటు అవసరాలూ మారిపోతున్నాయి. కాలానుగుణంగా సమాజం కూడా మార్పు చెందాలి. విద్యా రంగంలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. మూడు దశాబ్దాల క్రితం ఒక్కసారిగా ఇంజినీరింగ్ విద్యకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. అంతకుముందు ఇంజినీరింగ్ విద్య పరిమితంగా ఉండేది. కొన్ని కాలేజీలే ఉండేవి. కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ ప్రవేశంతో ఇతర దేశాలతోపాటు భారతదేశంలో కూడా ఇంజినీరింగ్ విద్యకు ప్రాముఖ్యత లభించింది. ఇంజినీరింగ్ చదువు మీద ఉన్నతవర్గాలలోనే కాదు, సామాన్యులలోనూ ఆసక్తి పెరిగిపోయింది. అమెరికా, ఆస్ట్రేలియాలాంటి దేశాలలో ఉద్యోగం, డాలర్‌లలో జీతం, దేశంలో కూడా మహానగరాలలో అనేక సంస్థలలో అత్యున్నత జీతం, హోదా లభిస్తుండడంతో ఇంజినీరింగ్ విద్య పట్ల మోజు పెరిగిపోయింది. పుట్టగొడుగుల వలె కాలేజీలు పుట్టుకువచ్చాయి. దేశవ్యాప్తంగా 1947లో దేశవ్యాప్తంగా 44 ఇంజినీరింగ్ కాలేజీలు, 3,200 సీట్లు మాత్రమే ఉండేవి. ఇప్పుడు దాదాపు 3,500 కాలేజీలు, 17.50 లక్షల సీట్లు దాటిపోయాయి. మొన్నటి వరకు డిమాండ్ విపరీతంగా ఉంది.సాఫ్ట్‌వేర్ రంగానికి ప్రాముఖ్యత తగ్గడంతో ఇంజినీరింగ్ విద్య పట్ల ఇపుడు మోజు తగ్గింది. ఇంజినీరింగ్ డిగ్రీతో సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగం సాధించడం అంత సులభం కాదనే విషయాన్ని విద్యార్థులు గ్రహిస్తున్నారు. అందుకే యేటేటా ఇంజినీరింగులో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. ఈ విద్యా సంవత్సరంలో తెలంగాణలోనే దాదాపు 15 వేల సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. ఎన్నో కాలేజీలు మూతపడ్డాయి. ఎంసెట్ కౌన్సెలింగ్ ముగిసిపోయింది. 177 కాలేజీలలో 79,346 సీట్లు ఉంటే, 63,900 మందికి మాత్రమే సీట్లు కేటాయించగలిగారు. మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని కాలేజీలలో మాత్రం ఇంజినీరింగ్ సీట్లకు ఇంకా డిమాండ్ ఉంది. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న ఆ కాలేజీలలో సీటు కోసం పోటీ పడుతూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారు. ఈసారి ఫీజులు భారీగా పెంచారుప్రభుత్వ నిర్లక్ష్యం, తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎస్ఆర్) అసమర్థత కారణంగా అంతా ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు అనుకున్నట్టే సాగుతున్నది. ఒక దశలో వారు కోర్టును సైతం నమ్మించి ఇష్టానుసారంగా లక్షల మేరకు ఫీజులను పెంచుకున్నారు. నియంత్రణ కమిటీ ఫీజుల పెంపునకు అనుమతించడం దురదృష్టకరం. 159 ఇంజినీరింగ్ కాలేజీలలో కనిష్టంగా రూ.45 వేలు, గరిష్టంగా రూ.1.60 లక్షలుగా ప్రభుత్వం ఫీజులు నిర్ణయించింది. లక్షకు పైగా ఫీజులు ఉన్న కాలేజీలు 40కి పైగా ఉన్నాయంటే దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పక్కనే ఉన్న ఏపీ సహా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో ఫీజులు లేవు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఏమీ లేదు. అధికశాతం కాలేజీలలో నాణ్యతా ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. 90 శాతం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేసే నైపుణ్యం లేదనే ఆయా కంపెనీలు అభిప్రాయపడుతున్నాయి. బోధనా సిబ్బందిలో చాలా మందికి సామర్థ్యం లేకపోవడం ఇందుకు కారణాలుగా చెబుతున్నారు. నిబంధనల ప్రకారం లక్షకుపైగా అధ్యాపకులు అవసరం. కానీ, లేరుకనీస వసతులు, లైబ్రరీ, వర్క్‌షాప్ లాంటి మౌలిక సౌకర్యాలు లేని కాలేజీలు కూడా ఎన్నో ఉన్నాయి. దీనికితోడు కంప్యూ టర్, సాఫ్ట్‌వేర్ రంగాలలో నిత్యం కొత్త కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటికి అనుగుణంగా బోధనలో మార్పులు చేయాలి. అది కొన్ని యాజమాన్యాలకు తలకు మించిన భారంగా ఉంది. తగిన అధ్యాపకులు దొరకడం కూడా కష్టతరమే. ఫలితంగా అధికశాతం ఇంజినీరింగ్ విద్యార్థులకు అదొక డిగ్రీలాగానే ఉపయోగపడుతున్నది. ఐదు, పది శాతం మాత్రమే ప్రైవేట్ కంపెనీలలో అత్యున్నత జీతభత్యాలతో చేరుతున్నారు. మిగిలిన 90 శాతం యేళ్ల తరబడి ఉద్యోగాల వేటలో ఉంటున్నారు. చిన్న చిన్న ఉద్యోగాలతో సరిపెట్టుకుంటున్నారు. ఉద్యోగం లభించక నిరాశతో కుమిలిపోతున్న ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు.కళాశాలలలో ప్రమాణాల పతనంతో విద్యార్థుల జీవితాలు అంధకారమవుతున్నాయి. ఇంజినీరింగ్ కాలేజీలు వ్యాపారంగా రూపాంతరం చెందాయి. ఆశ్రిత పక్షపాతం, అవినీతి, కుల, మత ప్రాతిపదికలు చదువుల నాణ్యతకు శాపంగా మారాయి. దళారులకు విడిచి పెట్టకుండా ప్రభుత్వమే నాణ్యతను కాపాడాలి. నిధుల కొరత లేకుండా చూడాలి. ఇంజినీరింగ్ డిగ్రీ చేతికి వస్తే చాలు తమ పిల్లలు అత్యంత సుఖవంత జీవితాన్ని గడుపుతారనే భ్రమను తల్లిదండ్రులు విడనాడాలి. విద్యను వ్యాపారంగా భావించే కోచింగ్ కేంద్రాలు, ఇంజినీరింగ్ కాలేజీలు యువతను మాయలో ముంచెత్తి వారి జీవితాలతో ఆటాడుకోవడం న్యాయం కాదు.

# థర్డ్ క్లాసు నుంచి సబ్జెక్టు టీచర్స్

విజయవాడ, నవంబర్ 4, నాణ్యమైన విద్యకోసం విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువస్తున్నామని సీఎం జగన్ అన్నారు. విద్యా శాఖ పై సీఎం జగన్ గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. బడులు ప్రారంభమ్యయే తొలి రోజునే విద్యాకానుక కిట్ ఇస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా స్కూల్ బ్యాగు, బైలింగువల్ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, షూ, సాక్సులు, బెల్టు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఇస్తున్నామని చెప్పారు. వీటన్నింటినీ ఒకేసారి పిల్లలకు స్కూల్ ప్రారంభించే తొలిరోజే అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్కూల్ పిల్లలకు సెప్టెంబరు, అక్టోబరు వరకు పాఠ్యపుస్తకాలు ఇవ్వని పరిస్థితి ఉండేదని సీఎం గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విధానంలో మార్పు తెచ్చామని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలోని పిల్లలు, వారి తల్లిదండ్రుల్లో నైతిక స్థైర్యం దెబ్బతినేలా వ్యతిరేక మీడియా రాతలు ఉన్నాయని జగన్ మండిపడ్డారు.పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్య అందడం కొందరికి ఇష్టం లేదని సీఎం జగన్ అన్నారు. అందుకే తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. రాకీయంగా జగన్‌ను ఇబ్బందిపెట్టాలి కాబట్టి, ఇలాంటి కథనాలు రాస్తున్నారని, రాజకీయంగా జరుగుతున్న ఈ యుద్ధంలో.. దురదృష్టవశాత్తూ సామాన్యులు, తల్లిదండ్రులు, బడిపిల్లలు ఇబ్బంది పడుతున్నారని జగన్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం రాగానే పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకువచ్చామని, పుస్తకాల్లో జోడించిన అదనపు సమాచారంతో బైలింగువల్ కాన్సెప్ట్ వల్ల టెక్స్ట్‌బుక్ సైజు పెరిగిందని, బైలింగువల్ టెక్స్ట్‌బుక్స్‌లో ఒక పేజీ తెలుగు, ఒక పేజీ ఇంగ్లీషు ఉంటుందన్నారు. దీంతో సాధారణంగానే టెక్స్ట్‌బుక్ సైజు పెరుగుతుందన్నారు. దీన్ని కూడా వక్రీకరించి, పిల్లలు, తల్లిదండ్రుల్లో ఆందోళన రేకెత్తించేలా తప్పుడు ప్రచారం చేయటం పై జగన్ అభ్యంతరం తెలిపారు.గతంలో క్లాస్ టీచర్‌కే అవకాశం లేని పరిస్థితుల నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్‌ను తీసుకొస్తున్నట్లు సీఎం వివరించారు. అంతకు ముందు పాఠ్యాంశాలు అదే సబ్జెక్టులో నిపుణుడైన టీచర్ బోధించే పరిస్థితి లేదని గుర్తు చేశారు. అందుకే సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్ పేరుతో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. మూడోతరగతి నుంచి 10వ తరగతి వరకూ సబ్జెక్ట్ టీచర్స్ కాన్సెప్ట్ సమర్థవంతగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. నిరంతరం పర్యవేక్షిస్తూ పిల్లలకు సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ బోధన అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు.డిజిటలైజేషన్ ప్రక్రియలో స్కూల్లో ఉన్న ప్రతి క్లాస్‌రూం డిజిటలైజ్ కావాలని సీఎం జగన్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న పేద పిల్లలకు మంచి భవిష్యత్ అందించాలన్నదే మన లక్ష్యమని వివరించారు. అప్పుడే వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. పేదరికం నుంచి బయటపడి, కేవలం విద్య ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. అందుకే విద్యారంగంలో చేపడుతున్న ఈ మార్పులు విషయంలో రాజీ పడొద్దని సూచించారు. విద్యారంగంలో పెడుతున్న ఖర్చు మానవవనరుల మీద పెడుతున్న అతి పెద్ద పెట్టుబడి కింద భావించాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకడుగు వేయాల్సిన పనిలేదన్నారు. అంతే కాదు గోరుముద్ద అమలు ప్రక్రియ కూడా పక్కాగా ఉండాలని సీఎం అన్నారు. ఎస్ఎంఎఫ్, టీఎంఎఫ్ నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# ఐప్యాక్ ఓకే అంటేనే టిక్కెట్....

గుంటూరు, నవంబర్ 4, వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల కింద టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో 71 మంది టెక్కలి నేతలు పాల్గొన్నారు. వారిలో 40 మంది వచ్చే ఎన్నికల్లో టెక్కలి అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ వద్దని నేరుగా సీఎం జగన్‌కు చెప్పారు. కానీ ఆయన మాత్రం వారి అభ్యంతరాలను పట్టించుకోలేదు. అభ్యర్థిగా దువ్వాడను ఖరారు చేశారు. అందరూ కలిసి గెలిపించుకుని రావాల్సిందేనని ఆదేశించారు. దీంతో టెక్కలి క్యాడర్ ఆశ్చర్యపోయింది. దీనికి కారణం.. అక్కడ క్యాడర్ అభిప్రాయాలు ఎలా ఉన్నా.. అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ ఉండాల్సిందేనని ఐ ప్యాక్ టీం నివేదిక ఇవ్వడమే కారణం. ఒక్క టెక్కలి విషయంలోనే కాదు.. నియోజకవర్గాల్లో పార్టీ నేతల అసంతృప్తి ఉందని భావిస్తున్న ఇతర నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులను జగన్ ఇలా ఖరారు చేయడానికి పీకే టీం నివేదికల్నే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయం వెనుక ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు ఉన్నాయి. ఆయన జగన్మోహన్ రెడ్డి కోసం ప్రత్యేకంగా పని చేశారు. సోషల్ మీడియా స్ట్రాటజీలు ఉపయోగించారు. సామాజిక సమీకరణాలు చూశారు. ఇలా అన్నీ పకడ్బందీగా ఉండటం.. వారు చేసిన సర్వేలన్నీ పక్కాగా ఉండటంతో జగన్ నమ్మకాన్ని పొందారు. ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ సొంత రాజకీయం చేసుకుంటూ బీహార్‌లో పాదయాత్ర చేస్తున్నారు కానీ.. ఏపీలో ఐ ప్యాక్ టీం మాత్రం పని చేస్తోంది. పీకేకు సన్నిహితుడైన రిషి రాజ్ నేతృత్వంలో ఏపీలో పీకే టీం పని చేస్తోంది. ఇటీవల తెలంగాణలో పీకే టీం పని ఆపేసింది. ఆ సిబ్బంది అంతా ఏపీకి వచ్చారు. దీంతో నియోజకవర్గాల్లో పరిస్థితులను వారు ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ జగన్‌కు నివేదికలు ఇస్తున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కూడా పూర్తిగా ఐ ప్యాక్ టీం ఆలోచన. ఆ టీం కనుసన్నల్లోనే ఆర్గనైజ్ చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు.. ఇంచార్జులు ఎలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనేది ప్రతీ రోజూ నివేదికలు పంపుతున్నారు. ప్రతీ నెలా సమీక్ష పెట్టి జగన్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు జారీ చేసేది ఈ ఐ ప్యాక్ టీం ఇచ్చే నివేదికలను బట్టే. అవన్నీ ఖచ్చితంగా ఉంటున్నాయి. ఎమ్మెల్యేలు ఎవరెవరు గడప గడపకూ వెళ్లడంతో లేదో.. తెలిసిపోతోంది. ఈ కార్యక్రమంపై ప్రజల్లో వ్యతిరేక ప్రచారం జరుగుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ జగన్ మాత్రం ఎట్టి పరిస్థఇతుల్లోనూ చేయాలని ఆదేశిస్తున్నారు. దీనికి కారణం ....ఇలా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలు చెప్పడం ద్వారా.. ప్రభుత్వమే మన దగ్గరకు వచ్చిందని ప్రజలు భావిస్తారని పీకే టీం ఎక్స్ ప్లెయిన్ చేయడమేనని అంటున్నారు. నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పీకే టీం నివేదికలపై ఆధారపడి ఉంటుందని జగన్ పదే పదే చెబుతున్నారు. పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచిస్తున్నారు. ఈ ప్రకారం ఎమ్మెల్యేలు కూడా ... ఆ దిశగా ప్రయత్నిస్తున్నారు. అయితే పలువురిలో మాత్రం తమ కంటే ప్రశాంత్ కిశోర్ బృందాన్నే జగన్ ఎక్కువగా నమ్ముతున్నారన్న అసంతృప్తికి గురవుతున్నారు. అయితే ఈ విషయంలో జగన్ ఏ మాత్రం మొహమాటానికి పోవడం లేదని.. సర్వేల విషయంలో పీకే టీం ఇచ్చేవాటికే కాకుండా మరో రెండు స్వతంత్ర సంస్థలతోనూ సర్వేలు చేయిస్తున్నారని చెబుతున్నారు. వైఎస్ఆర్‌సీపీలో పీకే ప్రభావం ఎక్కువగా ఉందని 2019 ఎన్నికల ముందూ ప్రచారం జరిగింది. ఇప్పుడూ అలాంటి పరిస్థితే వైఎస్ఆర్‌సీపీలో ఉంది. కానీ ఏదైనా విజయం కోసమేనని.. ఐ ప్యాక్ పనితీరుపై జగన్ సంతృప్తిగా ఉన్నారని అంటున్నారు.

# జనసేనాని తడబాటు...

ఏలూరు, నవంబర్ 4, చేగువేరా, భగత్‌సింగ్, పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెల నాగిరెడ్డితోపాటు మరెంతో మంది కమ్యూనిస్టు నాయకుల అడుగుజాడలలో నడుచుకుంటూ నా జీవితం పేద ప్రజలకు అంకితం చేస్తా. దేశానికి, రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే తపనే నన్ను రాజకీయాల వైపు మళ్లించింది' అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతూ ఉండేవారు. అన్న చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టిన సమయంలో యువరాజ్యం రాష్ట్ర అధ్యక్షుడిగా తన మార్కు చూపించారు. ప్రతిపక్షాల మీద ఘాటు పదజాలంతో విమర్శలు చేశారు. అతి తక్కువ సమయంలో యువతకు చేరువయ్యారు. తదనంతర పరిణామాలతో ప్రజారాజ్యం పార్టీని చిరంజీవి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి చేతులు దులుపుకున్నారు. ఇది నచ్చని పవన్ కొంతకాలం అన్నకు దూరంగా ఉన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్రప్రదేశ్ విభజనను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ప్రకటించారు. విడిపోయిన తర్వాత పది రోజుల పాటు అన్నం తినలేదని పదే పదే ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలనుకుని టీడీపీ, బీజేపీ తరఫున ప్రచారం చేసి ప్రధాని మోడీతోనే నేరుగా సత్సంబంధాలను ఏర్పరచుకునే స్థాయికి చేరుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి పవన్ ప్రచారం కూడా బాగా కలిసి వచ్చిందని అందరూ భావించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని తిరుపతి బహిరంగ సభలో ప్రధాని హామీ ఇచ్చారు. ఆ తరువాత 'సాధ్యం కాదు, ప్యాకేజీ మాత్రమే ఇస్తామని' మాట తప్పడంతో ఆ పార్టీని ప్రశ్నిస్తూ వచ్చారు. 'పాచిపోయిన లడ్డూలు ఇస్తే కుదరదని, ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని' గట్టిగా డిమాండ్ చేశారు.రెండోసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయాలని భావించి జనసేన పార్టీని స్థాపించారు. తన పార్టీ కులమతాలకతీతంగా పేద ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటుందని, నిరంతరం వారికి అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. సీపీఐ, సీపీఎంతో సాన్నిత్యం కొనసాగించి బీజేపీ, టీడీపీపై ఉద్యమాలు నిర్వహించారు. ప్రత్యేక హోదా ఇవ్వడంలో బీజేపీ, సాధించడంలో టీడీపీ ఘోరంగా విఫలమయ్యాయని, తాను ప్రత్యేక హోదా సాధిస్తానని చెబుతూ వచ్చారు. జనసేన, సీపీఐ, సీపీఎం కలిసి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేశాయి. పవన్ కళ్యాణ్‌కు యువత, మహిళలలో ఉన్న ఫాలోయింగ్ చూసి కాకలు తీరిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు జనసేన పార్టీలో చేరి పోటీ చేశారు. అందులో జేడీ లక్ష్మీనారాయణ, నాదెండ్ల మనోహర్ తదితరులు ఉన్నారు.నాదెండ్ల మనోహర్‌కు పార్టీలో ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కూటమితో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో పెను మార్పులు రావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావించారు. తీరా ఫలితాలు చూస్తే పవన్ రెండు చోట్ల పోటీ చేసినా ఒక్క చోట కూడా గెలవలేకపోయారు. జనసేన నుంచి ఒక్కరే ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత పవన్ నిలకడ లేని ఆలోచనలు చేసుకుంటూ వచ్చారు. సినిమాలలో నటించడం ప్రారంభించారు. పార్టీని నడిపించాలంటే డబ్బు ఉండాలి కదా? డబ్బు ఉండాలంటే సినిమాలు తప్పకుండా తీయాలని చెప్పడం మొదలెట్టారు. ఈ క్రమంలో నాదెండ్ల మనోహర్‌తో ఉన్న సాన్నిహిత్యం పవన్‌ను బీజేపీ వైపు వెళ్లేలా చేసింది. పథకం ప్రకారం మనోహర్ ఇదంతా చేశారనే ప్రచారం ఉంది. దీంతో జనసేన నాయకులు అసంతృప్తితో ఉన్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారుఇదంతా జనసేనానికి తెలిసే జరుగుతుందా? లేక తెలిసినా తెలియనట్టు ఉంటున్నారా? అనేది అర్థం కావడం లేదు. అమరావతినే రాజధానిగా కొనసాగించేందుకు, తాను అండగా ఉంటానని పవన్ రాజధాని ప్రాంతాలలో పర్యటించి రైతులకు మనోధైర్యం కల్పించారు. పవన్‌కు టాలీవుడ్‌లో ఏ హీరోకు లేని ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.కొద్ది రోజులుగా టీడీపీ కంటే ఎక్కువగా పవన్ ఆయన అనుచరులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై విరుచుకుపడుతున్నారు. వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖపట్నంలో జరిగిన ర్యాలీ నేపథ్యంలో జనసైనికులు మంత్రుల కార్ల మీద దాడులు చేయడంతో మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ఎన్నడూ లేని విధంగా పవన్ పరుష పదజాలంతో వైసీపీ మంత్రుల మీద విరుచుకుపడ్డారు. మంత్రులు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు పవన్ వ్యక్తిగత జీవితం గురించి ప్రస్తావిస్తూ 'ప్యాకేజీ స్టార్, చంద్రబాబు దత్తపుత్రుడు' అంటూ కౌంటర్ ఇచ్చి రాజకీయ దుమారం రేపుతున్నారు.ఈ వ్యాఖ్యలు పవన్ రాజకీయ భవిష్యత్‌పై పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన ఈ మూడు పార్టీలను బీజేపీ తన అవసరాలకు అనుగుణంగా వాడుకుంటోందని అంటున్నారు. పవన్ తెలంగాణలో సైతం పోటీ చేస్తాననడం, టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి మీడియాతో మాట్లాడడం మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి సంకేతమని చెప్పక తప్పదు. ఇప్పుడు పవన్ బీజేపీతో ఉంటారా? వామపక్షాలతో పాత బంధాలను పునరుద్ధరించుకుంటారా? వేచి చూడాలి.

## ఏపీ నుంచి గుజరాత్ కు ఇండస్ట్రీస్

విజయవాడ, నవంబర్ 4, ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులకు అవకాశం తగ్గిపోతుండడంతో అనేక సంప్రదాయేతర విద్యుదుత్పత్తి కంపెనీలు గుజరాత్ కి తరలిపోతున్నాయి. గతంలో కర్నూలు, కడప, అనంతపరం జిల్లాల్లో స్థాపించిన సంస్థలు అభివృద్ధిపరంగా ఎలాంటి నమ్మకం కలగక పోవడంతో వాటి కార్యకలాపాలక స్వస్తి పలికి పెట్టు బడులకు ఎంతో అనుకూలమయిన, ప్రధాని నరేంద్ర మోదీ స్వరాష్ట్ర మయిన గుజరాత్ కు తరలి పోతున్నాయి.అనంతపురం జిల్లా నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగల విండ్ మిల్ యూనిట్లు ఇప్పటికే తరలిపోయా యి. అవి ఉత్పత్తి చేస్తున్న గ్రీన్ విద్యుత్ కు తగినంత ధర పొందలేకపోవడమే అందుక ప్రధాన కారణమని తెలుస్తోంది. వాస్తవానికి నాలుగేళ్ల క్రితం అనేక ప్రయివేటు కంపెనీలు సోలార్, విండ్ పవర్ యూనిట్లను ప్రారంభించాయి. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం వాటి నుంచి యూనిట్ నాలుగు రూపాయల చొప్పున కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం టారిఫ్ ను మార్చి యూనిట్ కు కేవలం రెండు రూపాయలే యిస్తున్నది. ఇలానే, కళ్యాణదుర్గ, రామగిరి, రెడ్డం ప్రాంతాల్లో అనేక పెద్ద సంస్థలు నెలకొల్పిన యూనిట్లు మెల్లగా ఎక్కడో ఉన్న గుజరాత్ లో తమ యూనిట్లు ఏర్పాటు చేసుకున్నాయి. సుమారు వెయ్యి మెగావాట్ల యూని ట్లు ముఖ్యంగా అనంతపురం జిల్లాల్లో నెలకొల్పవలసినవి దూరంగా ఉన్న గుజరాత్ మేలని తరలి పోయాయని అంటున్నారు. వాస్తవానికి అనంతపురం జిల్లాలో కొండప్రాంతాలతో ఉన్నందువల్ల విండ్ విద్యుత్ కి ఎంతో అనుకూలం. ముఖ్యంగా ఏప్రిల్, సెప్టెంబర్ మధ్య గాలి వేగం గంటకు 45 కి.మీ ఉంటుంది. ఇది విద్యుదుత్పత్తికి ఎంతో అనుకూలమని రాష్ట్ర సంప్రదాయేతర ఇంధన అభివృద్ధి కార్పోరేషన్ (నెడ్ కాప్) పేర్కొన్నది. ముఖ్యంగా ఉరవకొండ, సి.కె.పల్లి, వజ్రకరూర్, రామగిరి , రొద్దం ప్రాంతాలు ఎంతో అనుకూలమని నెడ్ కాప్ అధికారులు పేర్కొన్నారు. పైగా వారి యూనిట్లు పెట్టుకోవడానికి కనీసం ఒక్క ఎకరం ప్రభుత్వ భూమి కూడా తమకు లేదని, కొండ ప్రాంతాలన్నీ ప్రయివేటు కంపెనీలకు లీజుకు ఇచ్చేశారని వారితో రైతులు కూడా ఒప్పందాలు కుదుర్చుకున్నారని అధికారులు చెప్పారు. అయితే పవర్ టారిఫ్ తమకు ఉపయోగకరంగా లేదు గనుక ఈ ప్రయివేటు కంపెనీలు వాటి కొత్త యూనిట్ల ఏర్పాటు విషయలో పెద్దగా ఆసక్తీ చూపడం లేదు.

## నెల్లూరులో రెండు హత్యల కలకలం

నెల్లూరు, నవంబర్ 4, వరుసగా రెండు రోజులు నెల్లూరు నగరంలో రెండు హత్యలు జరిగాయి. ఒకటి రాజకీయ ప్రతీకార హత్యగా అనుమానిస్తున్నారు. మరో హత్యలో అసలు హతుడు ఎవరో కూడా గుర్తు పట్టలేని పరిస్థితి. రెండు రోజుల్లో రెండు హత్యలు జరిగినా ఇప్పటి వరకూ హంతకుల గురించి ఆచూకీ లభించలేదు. త్వరలో హంతకుల్ని పట్టుకుంటామని పోలీసులు చెప్పారు. నెల్లూరు నగరంలోని ప్రధాన రహదారి అది. అర్ధరాత్రి, జోరు వర్షం కావడంతో నిర్మానుష్యంగా ఉంది. అదే సమయంలో ఓ ఆటో వెళ్తోంది. ఆ ఆటోను కొంతమంది బైకుల్లో ఫాలో అయ్యారు. చివరకు మనుషులెవరూ లేని చోట ఆటోకు బైకులు అడ్డం పెట్టి ఆపేశారు. ఆటోలనుంచి గిరీష్ కుమార్ అనే వ్యక్తిని బయటకు లాగారు. అతనితోపాటు ఉన్న మరో వ్యక్తి, ఆటో డ్రైవర్ అక్కడినుంచి పారిపోయారు. వారు పారిపోయిన తర్వాత గిరీష్ కుమార్ ను దారుణంగా నరికి చంపేశారు. అతని శవం పూర్తిగా రక్తంతో నిండిపోయింది. జోరు వానలో కూడా రక్తపు మరకలు రోడ్డుపై నుంచి తొలగలేదు అంటే ఎంత రక్తస్రావం జరిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.నెల్లూరు నగరం ఫతేఖాన్ పేటకు చెందిన అందె గిరీష్ కుమార్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. అతనిపై 2014 నుంచి 2019 వరకు వివిధ కేసులు నమోదయ్యాయి. సూళ్లూరుపేట, నెల్లూరు వేదాయపాళెం, చిన్నబజారు, బాలాజీనగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కేసులు నమోదయ్యాయి. హత్య, హత్యాయత్నం కేసులు కూడా అతడిపై నమోదయ్యాయి. నెల్లూరులోని దర్గామిట్ట పోలీస్ స్టేషన్ లో గిరీష్ పై రౌడీషీట్ కూడా తెరిచారు.గిరీష్ కి ఓ రాజకీయ పార్టీతో అనుబంధం ఉందని తెలుస్తోంది. కీలక నాయకుడితో అతడికి సన్నిహిత సంబంధాలున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో ఇటీవలే ఆ పార్టీకి చెందిన వ్యక్తిపై దాడి జరిగింది. ఆ దాడికి ఈ హత్యకు సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. హత్య జరిగిన సమయంలో హతుడితోపాటు ఉన్న స్నేహితుడి నుంచి కీలక సమాచారం సేకరించినట్టు తెలుస్తోంది.ఇక ఆ మరుసటి రోజే నెల్లూరులో మరో శవం బయటపడటం మరింత సంచలనంగా మారింది. నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు లోని గౌతమ్ నగర్, రామచంద్ర మిషన్ వద్ద గోనె సంచిలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆ శవం ఎవరిదనే విషయంపై ఇప్పటి వరకూ పోలీసులకు ఆధారాలు లబించలేదు. స్థానిక పోలీసులు శవం ఎవరిదనే విషయంపై ఆరా తీస్తున్నారు. హతుడు ఎవరో తెలిస్తే, అసలు హత్య ఎందుకు చేశారనే కోణంలో విచారణ మొదలు పెట్టే అవకాశముంది. అయితే రెండో కేసులో హతుడు కూడా ఎవరో తెలియకపోవడంతో పోలీసులకు ఏం చేయాలో పాలుపోవడంలేదు.నగరంలో వరుస హత్యలు జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారనే అనుమానాలొస్తున్నాయి. ఇటీవల బీట్ డ్యూటీలు మెరుగుపరిచామని కూడా పోలీసులు చెబుతున్నా వరుస హత్యలు జరిగే సమయంలో బీట్ డ్యూటీల్లో పోలీసులు ఎందుకు అప్రమత్తంగా లేరనే విషయం తేలాల్సి ఉంది.

## వైసీపీ ఎమ్మెల్యే ను అడ్డుకున్న జనసేన నాయకులు

అనంతపురం అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలంలోని దర్గాహ్వన్నూరు గ్రామంలో విద్యుత్తు తీగలు తెగిపడి మృతిచెందిన మహిళా కూలీల కటుంబాలు ఒక్కొక్కరికి ప్రభుత్వం తక్షణమే రూ. 25 లక్షల పరిహారం, ఇల్లు, భూమి ఇవ్వాలని జనసేన నాయకులు డిమాండు చేశారు. ఎంపీ తలారి రంగయ్య, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జడ్పీ ఛైర్మన్ గిరిజమ్మను జనసేన నాయకులు ఈశ్వర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు నిలదీశారు.

బాధిత కుటుంబాలకు పరిహారం చెక్కులను పంపిణీ చేసే సందర్భంలో జనసేన, వైకాపా కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగి నలుగురు కూలీలు మృతి చెందితే కంటి తుడుపు చర్యగా పరిహారం చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకొంటే ఎలా అని ఎంపీ, ఎమ్మెల్యేను నిలదీశారు. ఇరుపార్టీల వారిని రాయదుర్గం గ్రామీణ సీఐ యుగంధర్, ఎస్సై శివ ఆధ్వర్యంలో పోలీసులు చెదరగొట్టారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య ను పోలీసులు అక్కడ నుంచి తీసుకెళ్లారు...

# మండలి ఎన్నికలకు వేళాయెరా

విజయవాడ, నవంబర్ 4, ఆంధ్రప్రదేశ్‌లోని కడప-కర్నూలు-అనంతపురం, చిత్తూరు-నెల్లూరు-ప్రకాశం, విశాఖపట్నం-విజయనగరం-శ్రీకాకుళం జిల్లాల గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు చెందిన ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం 2023 మార్చి 29న ముగియనుంది. గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల నుంచి పశ్చిమ రాయలసీమకు చెందిన వెన్నపూస గోపాల్‌రెడ్డి, తూర్పు రాయలసీమకు చెందిన యండపల్లి శ్రీనివాస రెడ్డి, ఉత్తరాంధ్ర నుంచి పీవీఎన్ మాధవ్, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి పశ్చిమ రాయలసీమకు చెందిన కత్తి నరసింహారెడ్డి, తూర్పు రాయలసీమకు చెందిన విఠపు బాలసుబ్రహ్మణ్యం పదవీ విరమణ చేయనున్నారు. వెన్నపూస గోపాల్‌రెడ్డి వైఎస్‌ఆర్ సీపీ నుంచి, పీవీఎన్ మాధవ్ బీజేపీ నుంచి, కత్తి నరసింహారెడ్డి ఇండిపెండెంట్‌గా, యండవల్లి శ్రీనివాసరెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే చేపట్టింది. ఓటర్ల నమోదు కొనసాగుతోంది. శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలకు 18 నెలల సమయం మాత్రమే ఉంది. అందువలన మండలి ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. పట్టభద్రుల స్థానాలకు వైఎస్‌ఆర్ సీపీ, టీడీపీ ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించాయి. ఈ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది తమ ప్రాభవం ఇంకా పెరిగిందనే విషయాన్ని నిరూపించుకోవాలని వైఎస్‌ఆర్ సీపీ ఉవ్విళ్లూరుతోంది. టీడీపీ కూడా ఈ ఎన్నికలలో ఎలాగైనా గెలిచి పూర్వ వైభవం పొందేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి సహజంగా వామపక్ష పార్టీల మద్దతు ఉన్న ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థులు లేదా ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధిస్తుంటారు. ఈసారి మాత్రం తాము మద్దతు ఇచ్చే అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రధాన రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. పట్టభద్రుల నియోజకవర్గాలలో పశ్చిమ రాయలసీమ నుంచి వైఎస్‌ఆర్ సీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి తనయుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి, టీడీపీ నుంచి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, తూర్పు రాయలసీమ నుంచి వైఎస్‌ఆర్ సీపీ తరపున గూడూరు పట్టణానికి చెందిన శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, టీడీపీ తరపున కంచర్ల శ్రీకాంత్, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వైఎస్‌ఆర్ సీపీ తరపున బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఎస్. సుధాకర్, టీడీపీ తరపున గాడు చిన్ని కుమారి లక్ష్మి బరిలోకి దిగనున్నారు. తమ అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామంది బీజేపీ. జనసేన మాత్రం మౌనంగా ఉంది. ప్రచారంలో టీడీపీ ముందంజలో ఉంది. ఓటర్ల నమోదు ప్రక్రియకు మునుపే టీడీపీ అభ్యర్థులు నియోజక వర్గాలలో విస్తృతంగా పర్యటించారు. పశ్చిమ రాయలసీమ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విన్నూత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని మూడు జిల్లాల టీడీపీ ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జుల సహకారంతో పట్టభద్రులతో సమావేశమవుతున్నారు. నవంబర్ ఏడు లోగా ఓటర్లుగా నమోదు చేసుకుని తనను గెలిపించాలని కోరుతున్నారు. ఇదే పంథాను టీడీపీ మిగతా అభ్యర్థులు కూడా అనుసరిస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనపై యువత, ఉద్యోగులు, ఉఫాధ్యాయులలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని, అందుకే తమ విజయం 'నల్లేరు మీద నడకే' అని వారు నమ్ముతున్నారు. 2024లో తమదే అధికారం అనే భావనతో టీడీపీ ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జులు వీరికి సహకరిస్తున్నారు. అదే సమయంలో యువతను ఆకర్షించే నాయకత్వం లేకపోవడం, అధికార పార్టీ అభ్యర్థులను ఢీకొనే అర్థ బలం లేకపోవడం టీడీపీ బలహీనత అని చెప్పవచ్చు. వీరి గెలుపు ప్రభుత్వ వ్యతిరేకత ఓటు పైనే ఆధారపడి ఉంది. ఓటర్ల నమోదు మీద బీజేపీ కూడా దృష్టి సారించింది. ప్రస్తుత పరిస్థితులలో ఇక్కడ బీజేపీ ప్రభావం నామమాత్రంగా కూడా ఉండదనేది నిర్వివాదాంశం. జనసేనతో కలిసి పోటీ చేస్తే కొద్దిగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. కానీ, జనసేన వ్యూహం అంతుచిక్కడం లేదు. పార్టీ అధిష్టానం ఈ ఎన్నికల గురించి మాట్లాడిన సందర్భం కూడా లేదు. పశ్చిమ రాయలసీమకు చెందిన మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య మేనల్లుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, తూర్పు రాయలసీమకు చెందిన తిరుపతి జనసేన ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్, జనసేన అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, ఉత్తరాంధ్రకు చెందిన భీమిలి ఇన్‌చార్జి పంచకర్ల సందీప్, రాష్ట్ర పార్టీ వైద్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు లాంటి సమర్థ యువకులు జనసేనలో అనేక మంది ఉన్నారు. అయినా, పట్టభద్రుల ఎన్నిక పట్ల జనసేన నోరు తెరవకపోవడం ఆశ్చర్యకరం. తొమ్మిది జిల్లాల పరిధిలో జరగబోయే శాసనమండలి ఎన్నికలు అధికార వైఎస్‌ఆర్ సీపీకి జీవన్మరణ సమస్య. మూడున్నర సంవత్సరాల జగన్ పాలనకు, ముఖ్యమంత్రి తీసుకుంటున్న మూడు రాజధానుల లాంటి నిర్ణయాలకు ఈ ఎన్నికలు రెఫరెండంగా భావింపవచ్చు. 2019లో 151 సీట్లు సాధించడంలో యువత, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముఖ్య పాత్ర వహించారు. ప్రస్తుతం ఆ మూడు వర్గాలలోనే జగన్ పాలనపై తీవ్ర వ్యతిరేక ఉందని అంటున్నారు. పూర్వ ఎన్‌జీఓ నేత, సిట్టింగ్ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డిపై కూడా అసంతృప్తి అధికంగా ఉంది. గోపాల్‌రెడ్డి కుమారుడు రవీంద్రారెడ్డికే వైఎస్‌ఆర్ సీపీ టికెట్ కేటాయించిందిరాజధానుల అంశం ఈ ఎన్నికలలో ఏ విధంగా ప్రభావం చూపుతుందో తెలియదు. ఇటువంటి ప్రతికూల పరిణామాల మధ్య వైఎస్‌ఆర్ సీపీకి ఈ ఎన్నికలు 'కత్తిమీద సాముగా' మారాయి. ఆ పార్టీకున్న అధికార, అర్థ, అంగ బలాలతో వాటిని అధిగమించడం కష్టం కాకపోవచ్చు. టీడీపీ ప్రభుత్వం హయాంలో కడప స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికలలో నామమాత్రపు బలం కూడా లేని బీటెక్ రవి గెలిచిన వైనమే దీనికి నిదర్శనంగా చెప్పవచ్చు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు ఈ ఎన్నికలలో స్పందించే తీరే 2024 సాధారణ ఎన్నికలలో పునరావృతం అవుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

## వివేకా కేసులు నిందితులను కాపాడుతున్నారు

కడప సొంత చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డి కి, ఆయన కుటుంబ సభ్యులకు న్యాయం చేయలేని జగన్ 5 కోట్ల ఆంధ్ర ప్రజానీకానికి ఏమి న్యాయం చేస్తాడని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసీ రెడ్డి అన్నారు. వివేకానంద రెడ్డి పులివెందుల పట్టణం లో, సొంత ఇంట్లో కిరాతకంగా హత్య కావింపబడి మూడున్నార సంవత్స రాలైన అతీగతీ లేదు. జరుగుతున్న పరిణామాలను చూస్తుం టే జగన్ ప్రభుత్వం ఈ కేసులో నింది తు లను రక్షించేటందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు స్పష్టం అవుతోంది. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణ హాని ఉందని కడప ఎస్పీ కి వివేకానంద రెడ్డి కూతురు డాక్టర్ సునీత రెడ్డి లేఖ రాసింది. మా అన్న పాలనలో ఉన్న అంధ్రప్రదేశ్ లో మా నాన్న కేసుపై విచారణ జరిగితే న్యాయం జరగదు. కాబట్టి విచారణను వేరే రాష్ట్రానికి బదలాయించాలని సునీత రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం గమనార్హం. ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్త గిరి తనకు, తన కుటుంబ సభ్యులకు రక్షణ లేదు, తనకు ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి కారణమని చెప్పడం గమనార్హం. ఈ కేసులో సాక్షుల భద్రత పైన సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కడప ఎంపీ టికెట్ వివాదమే వివేకా హత్యకు కారణం అని సిబిఐ సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో చెప్పిన విష యం వాస్తవమని ముఖ్యమంత్రి చెల్లెలు షర్మిల మీడియా కు చెప్పిందని అయన గుర్తు చేసారు. గత ఎన్నికల్లో జగన్ పదవీ కాంక్షకు తాను సహకరించడం తాను చేసిన తప్పు అని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ చెప్పాడు. పై పరిణామాలు చూస్తుంటే పులివెం దుల రాజకీయం ఔ రంగజెబు రాజ కీయాన్ని మించి పోయినట్లు తెలుస్తోంది. ఔరంగజెబు తన పదవి కాంక్ష కోసం తండ్రి షాజహాన్ ను చెరసాలలో బంధించాడు. అన్న దారా ను చంపాడు. ఇద్దరు సోదరులకు ,ఒక కొడుకుకు, ఒక సమీప బంధువుకు మరణ శిక్ష విధించాడు. ప్రజా స్వామ్యంలో ఇటువంటి హింసారాజకీయం అవసరమా అని అయన ప్రశ్నించారు.

## ఇప్పటం గ్రామంలో ఉద్రిక్తత

తాడేపల్లి తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ బస్సు రవాణా లేని ఊర్లో రోడ్డు విస్తరణ పేరుతో ప్రజల్ని అధికారులు భయాందోళన గురి చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. జనసేన ఆవిర్భావ సభకు పొలాలు ఇవ్వటమే మేము చేసిన పాపమా. మా ఊరు జనసేన కి మద్దతు ఇవ్వటం వలన వైకాపా కుట్ర పూరితంగా మా ఊరిని నాశనం చేయడానికి కంకణం కట్టుకుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటం గ్రామం మొదట్లో ఊరి వెలుపల 20 అడుగుల దారి మాత్రమే ఉంటే కనీసం బస్సు సౌకర్యం లేని మా ఊరి మధ్యలో 120 అడుగుల రహదారి పేరుతో జనసేన మతతుధారులే లక్ష్యంగా కుట్రపూరితకంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటం గ్రామంలో జనసేన కార్యకర్తలని గ్రామస్తులకు మద్దతుగా వచ్చిన టీడీపీ, జనసేన నాయకుల్ని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు. అవసరం మే లేని చోట రోడ్డు పేరుతో విధ్వాసానికి తెరలేపిన వైకాపా ప్రభుత్వం ఇలాంటి ప్రభుత్వాన్ని మా జీవిత కాలంలో చూడలేదని తమ ఆవేదన వ్యక్తం చేసారు.

## బటన్లు నొక్కడం కాదు..రోడ్లు మరమ్మత్తు చేయండి

కళ్యాణదుర్గం అనంతపురం జిల్లా, కంబదూరు మండలం నూతిమడుగు వద్ద ఉన్న పెన్నానది వంతెన ఈ మధ్యన కురిసిన వర్షానికి కుప్పకూలి పొయింది. ప్రధానంగా కళ్యాణదుర్గం, నూతిమడుగు నుండి ధర్మవరం వెళ్ళ రహదారి వంతెన కూలిపోవడంతో రాకపోకలు పూర్తిగా బంద్ అయిపోయాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి అన్నారు. . పూర్తిగా ప్రధాన పట్టణాలు అయిన కళ్యాణదుర్గం, ధర్మవరం, కంబదూరు మండల కేంద్రాలకు కూడా వెళ్లలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వైసిపిల్లి, రాంపురం, మంగళకుంట , తదితర గ్రామాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విద్యనభ్యసించడానికి వెళ్లేందుకు అలాగే ఎంతోమంది రైతులు రైతు కూలీలు, వివిధ జబ్బులతో ఆసుపత్రులకు వెళ్ళు రోగులకు ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులపై వెళ్లే ప్రజానికం చాలా ఇబ్బందులు పడుతూరు. వైకాపా ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలు అంటూ బటన్లు నొక్కడం మాత్రమే చేస్తూ ఇలాంటి ఇబ్బందులు ఉన్న రోడ్ల మరమ్మత్తులు చేయడంలో చూపాలన్నారు. కేవలం నూతిమడుగు వద్ద మాత్రమే కాకుండా కుందుర్పి మండలం శీగలపల్లి, బ్రహ్మసముద్రం మండలం వద్ద ఇలాంటి బ్రిడ్జిలు తెగిపోయాయని వెంటనే యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తులు చేయాలని సూచించారు. మీనవేషాలు లెక్కించకుండా తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కానీ స్థానిక మంత్రి కానీ వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకొని చేపట్టి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అయన హితవు పలికారు.

## ప్రైవేట్ మెడిసిన్ మాఫియాను అరికట్టడంలో డిఎంహెచ్వో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విఫలం- ఏఐవైఎఫ్




ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు పట్టణంలో అఖిలభారత యువజన సమైక్య సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు జనరల్ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాలకొమ్మ రాజీవ్ పాల్గొని మాట్లాడుతూతక్కువ ధరలకు లభించే జనరిక్ మందులు జనాలకు చేరువ కావడం లేదు జనరిక్ మందులు సాధారణ మందు బిల్లల్లా పనిచేస్తాయని చెప్పే వైద్యులు కరువయ్యారు ఫలితంగా అధిక దరలకు కొనుగోలు చేస్తూ ప్రజలు జేబు గుల్ల చేసుకుంటున్నారు. ఔషధాల వినియోగం నానాటికి పెరిగిపోతుంది రోజువారి ఔషధాలు వాడే వారి సంఖ్య కూడా ఎక్కువైంది ఈ పరిస్థితుల్లో తక్కువ ధరలకు లభ్యమయ్యే జనరిక్ మందులు ఆశించిన మేర అందుబాటులోకి రావడం లేదు లాభాలకు అలవాటు పడిన వ్యాపారులు కంపెనీ మందులనే దుకాణంలో విక్రయిస్తున్నారు, లాభం అంతగా ఉండదని జనరిక్ మందుల విక్రయానికి విముఖత చూపుతున్నారు జనరిక్ ఔషధాల కంటే ప్రైవేట్ కంపెనీ మందులకే ఎక్కువ లాభమని జనరిక్ ఔషధాలలో ఒక మందు పైన 5% లాభం ఉంటే కంపెనీ మందులకు 80 శాతం లాభం ఉంటుందని దీనివల్ల జనరిక్ మందుల విక్రయించేందుకు టోకు వ్యాపారులు నుంచి చిల్లర దుకాణాల వరకు విముఖంగా ఉన్నారు దీనివల్ల రక్తపోటు మధు మొహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల వారు కంపెనీ మందులను కొనలేక జనరిక్ మందులపైన అవగాహన కల్పించే వైద్యులు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారుముఖ్యంగా డాక్టర్స్ మాత్రం ఈ జనరిక్ మందుల పైన ప్రజలకు అవగాహన కల్పించకుండా కంపెనీ మందులను ప్రోత్సహిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జన ఔషధీ అన్నా సంజీవని పథకాల ద్వారా ప్రతి మండలంలోనూ జనరిక్ ఔషధాల దుకాణాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు అయితే వీటిలో చాలా రకాల మందులు అందుబాటులో ఉండడం లేదు జనరిక్ మందులను బ్రాండెడ్ జనరిక్ మందులు అని ఎంత కుదిరితే అంతా రేటును ముద్రించి అమ్ముకుంటున్నారు వైద్యులు మాత్రం జనరిక్ మందుల గురించి ప్రజలకు చెప్పడం లేదు. జనరిక్ మెడిసిన్ వాడడం వల్ల ఏ రకమైన ప్రాబ్లంస్ ఉండదు జనరిక్ మందుల స్టోర్లో 25 పైసలు పెట్టి కొన్న ముందుకు ప్రవేట్ మెడిసికల్ స్టోర్లో 250 రూపాయలు పెట్టి కొన్న ముందుకు ఏం తేడా ఉండదు ఒకే రకంగా పనిచేస్తాయి వ్యాధి తగ్గుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రకాల జనరిక్ మందులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూసి ప్రైవేట్ కంపెనీల మందులను ప్రైవేటు హాస్పిటల్లో వైద్యులు ఏర్పాటు చేసుకున్న మెడికల్ షాపులలో విచ్చలవిడిగా అమ్ముకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు ముఖ్యంగా ఎమ్మిగనూరులో ఏర్పడిన హోల్సేల్ దుకాణాలలో ఎవరికి పడితే వారికి మెడిసిన్ అమ్మటం సందుకో మందుల షాపు ఏర్పడడం ప్రైవేట్ హాస్పిటల్లో ఇష్టానుసారంగా మెడిసిన్ బిల్లులు వేసి కోట్లల్లో సంపాదించడం చూస్తుంటే ప్రజలు ఎంత మోసపోతున్నారో అర్థమవుతుంది వీటి పైన చర్యలు తీసుకోవలసిన డిఎంహెచ్వో డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు పూర్తిగా విఫలమయ్యారు కారణం మామూళ్ల మత్తులలో ఉండటమే అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నరసింహులు గౌడ్. పట్టణ నాయకులు అమ్రేష్. ఏఐవైఎఫ్ నాయకులు పౌలు. రమేష్. వీరేష్. పృధ్వి. లోకనాథ్. తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల్లో నడకదారులు

నంద్యాల నంద్యాల జిల్లా కేంద్రంలో రోజురోజుకూ వ్యక్తిగత వాహనాలు విపరీతంగా పెరుగుతున్నాయి. దానికి తగినట్లు రహదారుల విస్తరణ లేదు. దీంతో జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా విపరీతమైన రద్దీ ఉంటోంది. రోడ్ల మీద నడవలేని పరిస్థితి పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన పుత్ పాతులు ఆక్రమణలకు గురయ్యాయి. పట్టణంలో పదుల సంఖ్యలో రోడ్లు ఉన్నా. ఇందులో 2. కి.మీ మేర కూడా సరిగ్గా పుత్ పాతులు లేవు . ప్రధానంగా సంజీవ నగర్ నుంచి శ్రీనివాస్ సెంటర్ , శ్రీనివాస్ సెంటర్ నుంచి నూనెపల్లె. శ్రీనివాస్ సెంటర్ నుంచి గాంధీ చౌక్. శ్రీనివాస్ సెంటర్ నుంచి చిన్న చెరువు కట్ట వద్దకు వ్యాపార సంస్థలు, చిరు వ్యాపారులు వాటిని ఆక్రమించడంతో పాదాచారులు భయం భయంగా నడవాల్సిన పరిస్థితి. ఎటువైపు నుంచి ఏ వాహనం ఢీకొంటుదోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే పద్మావతి నగర్ లో పలు కళాశాలలు, హోటల్స్ మాల్స్, రెస్టా రెంట్లు, వస్త్ర దుకాణాలు ఉన్నాయి. దీంతో ఈ రోడ్డు పట్టణంలోనే అత్యంత రద్దీగా ఉంటుంది. ఈ మార్గం మీదుగా రోజు సుమారు వేల వాహనాలు రాక పోకలు సాగిస్తుంటాయి. కళా శాలలు, పలు ప్రైవేట్ ఆసుపత్రులు , ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి బస్సుల్లో ప్రజలు ఎక్కువగా వస్తుంటారు. మున్సిపల్ ఆఫీసు వద్ద మరియు సంజీవ నగర్ వద్ద దిగి వారందరూ అక్కడ నుంచి వివిధ ప్రాంతాలకు వెళతారు. . అయితే ఇందులో కేవలం 10 శాతం కూడా నడిచేందుకు వీలు లేదు. షాపుల యాజమాన్యాలు వాటిపై ర్యాంపులు, మెట్లు నిర్మించారు. కొంతమంది ఏకంగా వ్యాపారాలు చేపడుతు న్నారు. అక్రమణలు తొలిగించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షలు ఖర్చు చేసి పాదచారుల కోసం రెండు పక్కల ఏర్పాటు చేశారు. అయితే ఇది మూన్నాళ్ల ముచ్చటలా మారింది. రెండు వైపులా ఫటిపాత్ ఆక్రమణలకు గురైంది. ఒకవైపు చిరువ్యాపారులు. మరోవైపు పలు దుకాణాల యాజమానులు ఆక్రమించారు. నిర్మాణాల వల్ల పాదచారులు రోడ్డుపైన నడవాల్సిన పరిస్థితి .నిర్మాణ సమయంలో ఎప్పుడు కూడా పూడిక తీయటానికి సై ఏర్పాటు చేయలేదు. దీంతో మళ్లీ దానికి అక్కడక్కడ రంధ్రాలు చేశారు. దీంతో నరవడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ దారుల నుంచి పుత్ పాతులను సరి చేయాలని పాదాచారులు కోరుతున్నారు.

## సీబీఐ కోర్టు ప్రారంభం


కర్నూలు కర్నూలు జిల్లాలో సీబీఐ రెండవ అదనపు కోర్టు విధులు ప్రారంభం అయింది. విశాఖ నుంచి సీబీఐ కోర్టు తరలిస్తూ హై కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం నుంచి కర్నూలు నుంచి సీబీఐ కోర్టు ప్రొసీడింగ్స్ మొదలు పెట్టినట్టు జడ్జి వెంకట్ రమణ తెలిపారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు సంభందించిన సీబీఐ కేసులకు అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన కేసులను విచారణ చేస్తామని,ప్రస్తుతం 28 సీబీఐ కేసులు విచారణకు ఉన్నాయని, సత్వర న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు సహకరించాలని రెండవ అదనపు సీబీఐ జడ్జి వెంకట్ రమణ తెలిపారు.

## తగ్గుతున్న సేకరణ లక్ష్యం

కాకినాడ, నవంబర్ 4, ధాన్యం కొనుగోలు చుట్టూ నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఒక వైపు ప్రభుత్వం ధాన్యం సేకరణ లక్ష్యాలను ఈ ఏడాది కుదించింది. మరో వైపు నవంబరు మొదటి వారం వచ్చినా నేటికీ ఇ-క్రాప్, ఇకెవైసి పూర్తికాలేదు. మరో వైపు గన్నీబ్యాగులు కొరత వేధిస్తోంది. వెరసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమవుతోంది. ఇ క్రాప్ నమోదు ఈనెల 9నాటికి తుది జాబితా సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ధాన్యం కొనుగోలు లక్ష్యాలను ఏడాదికేడాదికి తగ్గిస్తోంది. గతానికంటే ఈ ఏడాది వర్షాలు అధికంగా పడిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు గతంలో కంటే ఈ ఖరీఫ్‌లో అధికంగా సేకరించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా లక్ష్యాలను కుదించడాన్ని రైతులు తప్పుపడుతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2019-20 ఖరీఫ్‌లో 47,83,347 లక్షల మెట్రిక్ టన్నులను సేకరించగా, ఈ ఏడాది 2022-23 ఖరీఫ్ సీజన్‌లో 37లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా పెట్టుకుంది. అంటే కొనుగోలు ఈ నాలుగేళ్లలో దాదాపు 25శాతం కుదిస్తోంది. ఇది ఇలా ఉంటే గన్నీ బ్యాగుల కొరత వేధిస్తోంది. ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం గన్నీ బ్యాగులు 9.25కోట్లు కావాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 55లక్షల గన్నీ బ్యాగులు మాత్రమే ఉన్నాయి. పూర్తిస్థాయిలో ప్రభుత్వమే బస్తాలు పంపిణీ చేయాలంటే మరో 8.70కోట్ల బస్తాలు అవసరమవుతాయి. గన్నీ బ్యాగుల కొరత నేపథ్యంలో ప్రభుత్వం రైతులు స్థానికంగా గన్నీ బ్యాగులు సమకూర్చుకుంటే వారికి నగదు రూపేణా తిరిగి చెల్లింపులు చేస్తామని చెబుతోంది. ఆయా రైతులు సేకరించుకునే గన్నీ బ్యాగులు( క్వింటాలు బస్తాకు) రూ.12.50ల వంతున చెల్లించనుంది. ధాన్యం క్వింటాలు బస్తాలో సర్దుబాటు చేయాలంటే రెండున్నర బ్యాగులు వాడాల్సి ఉంటుంది. అంటే గన్నీ బ్యాగుకు ప్రభుత్వం సుమారు రూ.5ల వంతున చెల్లించనుంది. సేకరించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు రవాణా వాహనాలు కీలకం. ఇందు కోసం నవంబరు 21,22 తేదీల్లో రవాణా వాహనాలకు టెండర్లు ఆహ్వానించినప్పటికీ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) కిలో మీటరుకు ఎంత ఇవ్వాలనే అంశంపై తుది నిర్ణయం నేటి వరకు తీసుకోలేదు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసే వాహనాలో కాకుండా సొంత వాహనాల్లో రవాణా చేస్తే ఆయా రైతులకు 60 రోజుల లోగా ఆ చార్జీలను వారికి ప్రభుత్వం రీ- ఎంబర్స్‌మెంట్ చేయనుంది. 22-23 ఖరీఫ్‌లో కేవలం 37లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## రాష్ట్రవ్యాప్తంగా జనవాణి కార్యక్రమం

నాదెండ్ల మనోహర్



విజయవాడ జనసేన పార్టీ తనపెట్టిన జనవాణి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. భారత దేశం లో ఏ రాజకీయ పార్టీ అందుకోని విధంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచన తోఈ కార్యక్రమం చేపట్టిందని ఆ పార్టీ నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. నిన్న తాడేపల్లి లో జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే ఇటువంటి సంఘటన చాలా బాధాకరం. స్పందించే హృదయం లేని వారికి అధికారంలో ఉండే అర్హత లేదు. ముఖ్యమంత్రి వెంటనే అధికారం నుండి దిగిపోవాలి. ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదు కాబట్టే జనసేన జనవాణి కార్యక్రమం చేపట్టింది. జగనన్న కాలనీల పేరుతో పెద్ద మోసానికి పాల్పడింది ఈ ప్రభుత్వం. నవంబర్ 12,13,14 తేదీ లలో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలను సందర్శించి అక్రమాలను బయటపెడతామని అయన అన్నారు. 18లక్షల 60వేల ఇళ్ళు కట్టిస్తామని చెప్పారు ఆ ఇళ్ళు ఎక్కడ. రైతుల దగ్గర లంచం తీసుకున్న ఏకైక ప్రభుత్వంగా వైసిపి ప్రభుత్వం చరిత్ర లో నిలిచిపోతుంది. రైతుల దగ్గర తక్కువ రేటుకు భూములు తీసుకుని వాటిని జగనన్న కాలనీలకు ఎక్కువ రేటుకు అమ్ముకుని ఎంపీలు ఎమ్మెల్యేలు బాగుపడ్డారని అయన అన్నారు.

## విద్య,ఉపాధి హక్కులకై నవంబర్ 25న చలో ఢిల్లీ విజయవంతం చేయండి

ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు పట్టణంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,జాతీయ నూతన విద్యవిధానాన్ని రద్దు చేయాలని,దేశంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25న ఢిల్లీలో జరిగే చలో పార్లమెంట్ మార్చ్ ను జయప్రదం చేయాలని సీపీఐ ఎమ్మిగనూరు కార్యాలయంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్ట ప్రకారం మన రాష్ట్రంలో 11 జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలో ప్రారంభించినప్పటికి నిధులు కేటాయించకపోవడం వలన అవి మొండి గోడలకే పరిమితమయ్యాయి అన్నారు. హై స్కూల్స్ లలో విలీనం చేయడం వలన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక డ్రాప్ అవుట్ అవుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వసతి దీవెన, విద్యా దీవెన, స్కాలర్షిప్ రెయిన్బర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ఉపాధి హక్కులను కల్పించడానికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ బిల్లును తీసుకురావడానికి, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయకరణ,విద్యా ప్రైవేటీకరణకు జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టడానికి ప్రభుత్వ విద్యారంగాపరిరక్షణ కోసం నూతన జాతీయ విద్యా విధానం 2020 బిల్లును రద్దు చేయాలని,ప్రతి ఏటా 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడం పక్కన పెట్టి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెబుతు ఉన్న ఉద్యోగాలనే ఉడగొడుతున్నారని,కావున భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేసి కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కావున ఈ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈ నెల 25 న ఢిల్లీలో జరిగే చలో పార్లమెంట్ మార్చ్ లో విద్యార్థి,యువజన లోకం, పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహా ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## అంత్యక్రియలకు 5, వేల రూ ఆర్థిక సహాయం చేసిన అడివప్పగౌడ్



కౌతాళం : మండలంలోని వల్లూరు గ్రామంలో చాకలి బసవరాజు (70 ) సంవత్సరాలు మృతి చెందారని తెలిసిన వెంటనే తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మృతి దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ చాకలి బసవరాజుకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నాడని పేర్కొన్నారు. చాకలి బసవరాజు అంత్యక్రియలకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశానని అన్నారు. చాకలి బసవరాజు ఆత్మ ప్రశాంతంగా ఉండాలని భగవంతుని వేడుకున్నానని అన్నారు. గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చిన నా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. నిజంగా చెప్పాలంటే గ్రామము అంటే, నా కుటుంబం అని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ అన్నారు.

## స్పందన పై మున్సిపల్ కార్యాలయం లో అవగాహన సదస్సు

**--వెంకట దాస్ అసిస్టెంట్ కమిషనర్**

నంద్యాల :- మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం నాడు స్పందన కార్యక్రమం పై అవగాహన సదస్సు అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్పందనకు వచ్చిన వినతిపత్రాలను



కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు చేసామని తెలిపారు. వచ్చిన వినతులను దేనికి సంబంధించినది అనే విషయం తెలుసుకుని వాటిని ఆయా సెక్షన్ల అపీసర్ కు పంప వలెను . ఏదైనా సమస్య ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వర్రా మద్దిలేటి. మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ కాలనీ అభివృద్ధి చేయండి



ఎమ్మిగనూరు :-ఎమ్మిగనూరు పట్టణంలోని ముస్లిం మైనార్టీ కాలనీ గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ ముస్లిం మైనార్టీ కౌన్సిలర్లు చొరవ తీసుకొని మైనార్టీ కాలనీ అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ దాదాసాహెబ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ కాలనీ ప్రజలు రోడ్లు డ్రైనేజీ కాలువలు లేక చాలా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు ఈ కాలనీలో 2000 పైగా జీవనం కొనసాగిస్తున్నారని, వర్షం వస్తే బయటకు రాలేని పరిస్థితి నెలకొంటుంది అన్నారు. ఇదే కాలనీలో ముళ్ళ పోదుళ్ళు పెరిగి , అలాగే పాముకాటుకు దాదాపు 5 మంది వరకు చనిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే విద్యుత్ సమస్య చాలా ఉందని, చాలా చోట్ల విద్యుత్ దీపాలు లేవని అన్నారు. రోడ్లు గుంతల మయంగా మారడంతో ఇదే కాలనీ ప్రజలు కిందకు పడి కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్న సంఘటన కూడా ఉన్నాయని తెలిపారు. అధికార పార్టీ చెందిన ఏడు మంది కౌన్సిలర్లు, ఇద్దరు కో - అప్షన్ మెంబర్లు ఉన్నారని ఇదే కాలనీపై అభివృద్ధి గురించి కౌన్సిల్ లో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జననివాసం లేనచోట లైట్లు ఏర్పాటు చేస్తే ఎలా అని.. 2వేలకు పైగా జీవిస్తున్న ప్రజల కోసం మౌలిక వసతులు

**దాదాపు 2వేలకు పైగా కుటుంబాలు జీవనం చేస్తున్నారు**

**వర్షం వస్తే బయటికి రాలేని పరిస్థితి నెలకొంది**

**రోడ్లు, విద్యుత్, మౌలిక వసతులు లేక మైనార్టీ కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు**

**టీడీపీ మాజీ కౌన్సిలర్ దాదా సాహెబ్**



కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్నటువంటి గెలిచినా కౌన్సిలర్ ఒక్కసారి కూడా మైనార్టీ కాలనీలో పర్యటించలేదని అన్నారు. ఒకసారి పాలకులు, అధికారులు మైనార్టీ కాలనీ పరిశీలించాలని ఆ తర్వాత అక్కడి నెలకొన్న పరిస్థితులు మీకే అర్థమవుతుందని అని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి మైనార్టీ కాలనీ అభివృద్ధి కొరకు షిప్ కింద దాదాపు 2కోట్లు నిధులు కూడా మంజూరు చేశారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి మైనార్టీ కాలనీ రోడ్లు డ్రైనేజీ నీటి వసతి కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మహేష్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## 13 వతేది కర్నూలు నగర బ్రాహ్మణ కార్తీక వన భోజనాలు



కార్తీక మాసం సందర్భంగా కర్నూలు నగరం లో బ్రాహ్మణ కులస్తుల కార్తీక వన భోజనాలు 13 వ తేది ఆదివారం సంకల్ బాగ్ హరిహర క్షేత్రం లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేస్తున్నామని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర శర్మ కార్యదర్శి హెచ్ కె రాజశేఖర రావు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కోశాధికారి హెచ్ కె మనోహర రావు ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరణ చేసినారు. ఈ బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కు నగరం లో మధ్వ, స్మార్త, వైష్ణవ శాఖ బేధాలు లేకుండా బ్రాహ్మణ బంధువులు అందరూ హాజరు అయి బ్రాహ్మణ సంఘీభావం చాటాలి అని పిలుపు ఇచ్చారు. ఈ సంవత్సరం ప్రత్యేకం గా కరివేనా సత్రం ఆధ్వర్యంలో కల కంచి మఠం శంకర వేద విద్యాలయం వేద విద్యార్థులచే చతుర్వేద పారాయణం, వేద స్వస్తి ఆశీర్వచనం ఉంటుందని తెలిపారుఈ కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులు మాధవ ప్రభు, శివరాం ప్రసాద్, దేవి ప్రసాద్, గోవర్ధన్, పవనకుమార్ శర్మ,ప్రసన్న కుమార శర్మ, సాయికుమార్ శర్మ, గురు రాజా తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను గెలిపించుకుందాం.

**-మాజీ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి.**

వెంకటగిరి .. అందరం కలిసి పనిచేద్దాం-సమిష్టి కృషితో శాసన మండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయకేతనం ఎగిర వేద్దాం అని మాజీ మంత్రివర్యులు వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. తూర్పు రాయలసీమ పట్టభద్రులు/ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల్లో..ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించిన వైకాపా అభ్యర్థులుగా,పట్టభద్రుల అభ్యర్థిగా పోటీచేస్తున్న పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి,మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నపర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన బాలాయపల్లి మండల ముఖ్యులతో బాలాయపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 నాటి ఎన్నికల్లో 5937 మంది పట్టభద్రులు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో ఓటర్లుగా నమోదై వున్నారని,ప్రస్తుతం 2019 నాటికి పట్టభద్రులైన వారిని ఓటర్లుగా రెండింతలు నమోదు పరిచేలా స్థానిక నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు .ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత సమయం లోగా ,అర్హులైన ప్రతీ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకునేలా,తద్వారా..రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల ఘన విజయానికి కృషి చేయాలని కోరుతూ... ఆనం రామనారాయణ రెడ్డి బాలాయపల్లి మండల నేతలకు దిశా నిర్దేశం చేశారు.బాలాయపల్లి మండలంలో ఇప్పటివరకు దాదాపు 639 మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్లుగా దరఖాస్తు చేసి వున్నారని, ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోని అర్హులను గుర్తించి,సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ మరియు స్థానిక అధికారులు,ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.పార్టీలకు అతీతంగా అందరిని నమోదు చేసే విధంగా సహకరించాల అని ఈ సందర్భంగా వైకాపా నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

## 'పుష్ప 2' కోసం సుక్కు ఎక్కడా తగ్గేదేలే!



స్టార్ హీరో అల్లు అర్జున్ నటించిన 'పుష్ప' ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించిన విషయం తెలిసిందే. బన్నీని పాన్ ఇండియా స్టార్ గా సుకుమార్ ని పాన్ ఇండియా డైరెక్టర్ ల జాబితాలో చేర్చిన ఈ మూవీ వసూళ్ల పరంగానూ ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద ఊహించని వసూళ్లని రాబట్టి విస్మయానికి గురిచేసింది. త్వరలో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించి హాట్ టాపిక్ గా మారిన ఈ మూవీకి సీక్వెల్ గా 'పుష్ప 2'ని తెరపైకి తీసుకురానున్న విషయం తెలిసిందే.'పుష్ప' విజయాన్ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సుకుమార్ తో పాటు మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా.. ఏ విషయంలోనూ రాజీపడకుండా తగ్గేదేలే అన్నట్టుగా ఈ మూవీని భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. వరుస భారీ చిత్రాల తరువాత గత కొన్ని నెలలుగా యావత్ దేశం మొత్తం 'పుష్ప 2' ఎప్పుడెప్పుడు మొదలవుతుందా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.ఇటీవల పాన్ ఇండియా వైడ్ గా సంచలనాలు సృష్టించిన పలు క్రేజీ సినిమాలని పరిశీలించిన దర్శకుడు సుకుమార్ కథలో కావాల్సిన మార్పులు చేర్పులు పూర్తి చేశారు.ఫైనల్ డ్రాఫ్ట్ సిద్ధమైంది. ఇక సెట్స్ వెళ్లడమే తరువాయి. దీపావళి తరువాత మొదలు పెట్టాలనుకున్నారు. కానీ కుదరలేదు. ఫైనల్ గా నవంబర్ 13 నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని సుకుమార్ మొదలు పెడుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే బన్నీ లుక్ టెస్ట్ తో పాటు టెస్ట్ షూట్ ని కూడా మొదలు పెట్టినట్టుగా క్లారిటీ వచ్చేసింది. సినిమాటోగ్రాఫర్ మిరోస్లా కుబా ఇటీవల ఆన్ లొకేషన్ లో జరుగుతున్న టెస్ట్ షూట్ ఫొటోని షేర్ చేయడంతో రెగ్యులర్ షూటింగ్ పై క్లారిటీ వచ్చేసింది. ఇదిలా వుంటే ఈ మూవీ షూటింగ్ విషయంలో రాజీపడకూడాదని ఏ విషయంలోనూ తగ్గేదే లే అని సుకుమార్ ఈ మూవీని మరింత ప్రత్యేకంగా వుండాలని స్పెషల్ సీన్ లని రెడీ చేశారట. అంతే కాకుండా ఈ మూవీకి సంబంధించిన కీలక ఘట్టాలని థాయ్ లాండ్ లో రెండు నెలల పాటు నిరవధికంగా చిత్రీకరించాలని దర్శకుడు సుకుమార్ భారీ స్కెచ్ వేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా తన ప్లాన్ కి తగ్గట్టుగానే బన్నీపై పులి ఫైట్ ని కూడా ప్లాన్ చేశారని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే.అయితే ఈ భారీ ఫైట్ కోసం వీఎఫ్ ఎక్స్ పులిని వాడకుండా ఏకంగా ఒరిజినాలిటీ కోసం ఒరిజినల్ పులినే రంగంలోకి దించేస్తున్నారట. సినిమాకు బన్నీపై చిత్రీకరించే పులి ఫైట్ ప్రధాన హైలైట్ గా నిలవనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఫైట్ కోసం ఓ పులికి ప్రత్యేక శిక్షణని ఇప్పిస్తున్నారట. త్వరలో బ్యాంకాక్ లో కీలక ఘట్టాలని చిత్రీకరణ కు శ్రీకారం చుట్టబోతున్నారని ఇన్ సైడ్ టాక్. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించనున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో ఫహద్ ఫాజిల్ ధనుంజయ సునీల్ అనసూయ నటించనున్నారు.

## చరణ్ తదుపరి సినిమా ఆ ఇద్దరిలో ఎవరితో?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఆర్ ఆర్ ఆర్ సినిమా తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఉన్నాడు. ఇప్పటికే ఆచార్య తో ప్రేక్షకుల ముందుకు వచ్చేశాడు. ఆ సినిమా నిరాశ పర్చినా కూడా ఏమాత్రం బ్రేక్ తీసుకోకుండా శంకర్ సినిమాను మొదలు పెట్టడం జరిగింది. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో సినిమా చేస్తున్న సమయంలోనే చరణ్ మరో సినిమా చేయాలని భావించాడు.శంకర్ సినిమా తో సమాంతరంగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమా ను చరణ్ చేసేందుకు ప్లాన్ చేసుకున్నాడట. కానీ కొన్ని కారణాల వల్ల గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందాల్సిన చరణ్ మూవీ క్యాన్సిల్ అయ్యిందని తెలుస్తోంది. గౌతమ్ తో చరణ్ తదుపరి సినిమా క్యాన్సిల్ అవ్వడంతో అభిమానుల్లో ఆసక్తికర చర్చ మొదలు అయ్యింది.రామ్ చరణ్ 16వ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నది ఎవరు అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రామ్ చరణ్ ప్రస్తుతం ఇద్దరు దర్శకుల వైపు చూస్తున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. అందులో మొదటగా సుకుమార్ వైపు కాగా మరో దర్శకుడు త్రివిక్రమ్.ఇప్పటికే రంగస్థలం సినిమాను సుకుమార్ దర్శకత్వంలో రామ్ చరణ్ చేశాడు. ప్రస్తుతం పుష్ప 2 సినిమా పనిలో ఉన్న సుకుమార్ వచ్చే ఏడాది చివరి వరకు అదే సినిమా పనిలో ఉంటాడు. ఇక త్రివిక్రమ్ మాత్రం మహేష్ బాబు తో ప్రస్తుతం చేస్తున్న సినిమా ను వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేయబోతున్నాడు.శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ చేస్తున్న సినిమా వచ్చే ఏడాది సమ్మర్ వరకు విడుదల అయ్యే అవకాశం ఉంది. కనుక రామ్ చరణ్ మరియు త్రివిక్రమ్ ఒకే సారి ఖాళీ అవుతారు. దాంతో ఇద్దరి కాంబో లో సినిమా వచ్చే అవకాశాలు లేక పోలేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి చరణ్ తదుపరి సినిమా సుకుమార్ తోనా? త్రివిక్రమ్ తోనా? అనే విషయంలో ఫ్యాన్స్ క్లారిటీ కోరుకుంటున్నారు.

## సమంత సినిమాకు అది కలిసి వస్తుందా?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటించిన యశోద సినిమా తెలుగు తో పాటు ఇతర భాషల్లో నవంబర్ 11న విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే ఒక సారి విడుదల వాయిదా పడి తాజాగా విడుదల కాబోతున్న యశోద సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో సమంత పాల్గొనే పరిస్థితి లేదు. ఆమె తీవ్ర అనారోగ్య పరిస్థితిలో ఉన్న విషయం తెల్సిందే.ఆమె బెడ్ పై.. చేతికి సెలైన్ ఉండగా యశోద సినిమాకు డబ్బింగ్ చెప్పిన విషయం తెల్సిందే. అలాంటి సమంత సినిమా ప్రమోషన్ కు వచ్చే పరిస్థితి లేదు అంటూ చాలా మంది భావిస్తున్నారు. ఇప్పుడు అంతా కూడా సమంత గురించి మాట్లాడుకుంటున్నారు. కనుక యశోద సినిమాకు కావాల్సినంత పబ్లిసిటీ అయితే దక్కింది.యశోద సినిమా కు సమంత పబ్లిసిటీ చేయకున్నా కూడా తప్పకుండా సానుభూతి కలిసి వస్తుందని.. తప్పకుండా సినిమా కు జనాల నుండి స్పందన ఉంటుందనే నమ్మకంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. సినిమా కాస్త పాజిటివ్ టాక్ దక్కించుకున్నా కూడా ఖచ్చితంగా భారీ కలెక్షన్స్ దక్కించుకునేలా సానుభూతి ఉంది అనడంలో సందేహం లేదు.సమంత కీలక పాత్రలో నటించిన ఈ సినిమా కథ మొత్తం కూడా సరోగసి విధానం.. ఆ పేరుతో చట్ట విరుద్ధంగా సాగుతున్న అక్రమాల గురించి చూపించబోతున్నారట. వరలక్ష్మి శరత్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుంది.యశోద సినిమాలో సమంత గర్భవతి పాత్రలో కనిపించబోతుంది. గర్భవతిగానే సమంత చేసే యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయని అంటున్నారు. చాలా రియలిస్టిక్ గా సమంత యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని తాజాగా తెగ ప్రచారం జరుగుతుంది. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రఫర్ ఈ సినిమా కి స్టంట్స్ అందించాడు.మొత్తానికి సమంత మయో సైటిస్ తో బాధపడుతున్న ఈ సమయంలో విడుదల కాబోతున్న నేపథ్యంలో ఫలితం ఎలా ఉంటుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సమంతకు ఈ సినిమా సక్సెస్ అయితే మానసికంగా బలం చేకూరుతుందని చాలా మంది భావిస్తున్నారు. మరి యశోద ఫలితం ఏంటో తెలియాలంటే నవంబర్ 11 వరకు వెయిట్ చేయాల్సిందే.

## టీమిండియాతో ఫైనల్ ఆడే జట్టు ఇదేనన్న ఆసీస్ దిగ్గజం.. అయితే!



టీ20 ప్రపంచకప్-2022 తుది అంకానికి చేరుకుంటోంది.సూపర్-12లో భాగమైన ఎనిమిది జట్లు సెమీస్ బెర్త్ కోసం హోరాహోరీగా తలపడుతున్నాయి. మరోవైపు ఈ ఎడిషన్‌లో వర్షం సైతం జట్ల తలరాతను ప్రభావితం చేసే అంశంగా పరిణమించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా గ్రూప్-2లో ఆదివారం(నవంబరు 6) నాటి మ్యాచ్‌లు ముగిసేదాకాసెమీస్ చేరే జట్లేవో చెప్పలేని పరిస్థితిబుమ్రా లేకున్నాఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం రిక్కీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియాతో పాటు ఫైనల్ చేరే జట్టు ఇదేనంటూ అంచనా వేశాడు. ఈ మేరకు ఐసీసీ వెబ్‌సైట్ కాలమ్‌లో.. "ఆస్ట్రేలియా కొన్ని విభాగాల్లో కాస్త వెనుకబడి ఉంది. మరోవైపు టీమిండియా జస్‌ప్రీత్ బుమ్రా సేవలు కోల్పోయింది.అయినప్పటికీ ఈ రెండు జట్లు తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. ఫైనల్ మ్యాచ్‌ను నేరుగా వీక్షించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ టోర్నీ ఆసాంతం స్టేడియం ప్రేక్షకులతో కిక్కిరిసిపోతోంది.కచ్చితంగా చెప్పలేం.. అయితేకొన్ని మ్యాచ్‌లకు అంతరాయం కలిగినా ఇండియా- పాకిస్తాన్ వంటి మ్యాచ్‌లు పూర్తి వినోదం అందించాయి. నిజానికి ఫైనల్ ఆడేందుకు మెల్‌బోర్న్‌కు ఏ జట్లు వెళ్తాయో ఎవరూ కరెక్ట్‌గా చెప్పలేరు. అయితే, ఆస్ట్రేలియా తన మార్గాన్ని సుగమం చేసుకుంటుందని భావిస్తున్నా.సౌతాఫ్రికా కూడా ప్రమాదకర జట్టే. అయితే, నేను ముందు నుంచి చెప్తున్నట్లుగానే ఇండియా- ఆస్ట్రేలియా మధ్యే ఫైనల్ జరుగుతుందని అనుకుంటున్నా" అని పాంటింగ్ రాసుకొచ్చాడు. కాగా గ్రూప్-2లో ఉన్న టీమిండియా ఇప్పటి వరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 3 గెలిచి ఆరు పాయింట్లతో టాపర్‌గా ఉండగా.. గ్రూప్-1లో ఆస్ట్రేలియా నాలుగింట రెండు గెలిచి ఐదు పాయింట్లతో ప్రస్తుతం మూడో స్థానంలో ఉంది.ఇక ఇదే గ్రూపులో ఉన్న న్యూజిలాండ్ మెరుగైన రన్‌రేటుతో 7 పాయింట్లతో టాపర్‌గా కొనసాగుతోంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190